**పత్రికాప్రకటన** **కాకినాడ, 18.9.2018**

పోలవరం ప్రోజెక్ట్ నిర్వాసితుల కొరకు చేపట్టిన పునరావాస కాలనీల నిర్మాణాలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఐటిడిఏ ప్రోజెక్ట్ అధికారులు, సబ్‌కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలవరం నిర్వాసితల కొరకు కాలనీల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల కాలనీలలో చేపట్టిన గృహాలన్నీ రానున్న 45 రోజుల్లో బేస్‌మెంట్ స్థాయి నుండి రూఫ్ స్థాయికి చేరుకోవాలని ఆదేశించారు. ఈ నెలఖారున జిల్లాలో పర్యటన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందుకూరుపేట-1 కాలనీని సందర్శించనున్నారని ఆయన తెలిపారు. ప్రోజెక్ట్ నిర్వాసిత కుటుంబాలల్లోని యువతకు ఉద్యోగ నైపుణ్యాలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, ఐటిడిఏ పిఓలు, సబ్‌కలెక్టర్లు, భూసేకరణ అధికారులు, ఆర్అండ్‌బి, పిఆర్, ట్రైబల్ వెల్ఫేర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)